Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
8-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 57

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కొత్త మెట్రోలకు ఏప్రిల్‌లో టెండర్లు

అధికారులతో సమీక్షిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

### మెట్రోలు, ఎలివేటెడ్ కారిడార్లపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించి వచ్చే ఏప్రిల్‌లో టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

2లో

## సంక్రాంతికి పోదాం.. చలో చలో!




### 7,200 ఏపీఎసఆర్టీసీ ప్రత్యేక బస్సులు

### నేటి నుంచి పండగకు వచ్చి వెళ్లేలా ఏర్పాటు

### ప్రత్యేక బస్సుల్లో అదనపు చార్జీలు ఉండవు

### ఆర్టీసీ ఎండీ తిరుమలరావు స్పష్టీకరణ

అమరావతి: సంక్రాంతి పండగకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 7,200 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఏపీఎసఆర్టీసీ తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, చెన్నై నుంచి అదనపు సర్వీసులు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ ఇన్‌చార్జి ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకూ పొరుగు రాష్ట్రాల నుంచి ఏపీకి వచ్చేందుకు.. అదేవిధంగా తిరిగి 16 నుంచి 20వ తేదీ వరకు తిరుగు ప్రయాణానికి ఈ బస్సులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.




## ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

### 8వ తేదీన ఫలితాల ప్రకటన

### షెడ్యూల్ ప్రకటించిన ఈసీ

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారం కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఈ నెల 10వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. 17వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంటుంది. 18న నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుంది. 20వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగుతుంది. 8న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటాయి.

2లో

# సుప్రీంలో న్యాయపోరాటం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

## 'క్వాష్' కొట్టివేతపై సర్వోన్నత న్యాయస్థానానికి

న్యాయవాదుల సమక్షంలో ఏసీబీ విచారణ జరిపేలా హైకోర్టుకు..

కోర్టు నాకు ఉరిశిక్ష వేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చంకలు గుద్దుకుంటున్నారు

రేవంత్ మొగోడైతే ఫార్ములా%-%ఈ పై తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చర్చ పెట్టాలని సవాల్

హైకోర్టు తీర్పు నేపథ్యంలో కేటీఆర్‌తో పార్టీ ముఖ్యనేతల భేటీ



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని అడ్డు పెట్టుకుని తనపై బురదచల్లేందుకు పెట్టిన అక్రమ కేసులపై పోరాడేందుకు రాజ్యాంగం, చట్టపరంగా ఉన్న హక్కు లను ఉపయోగించుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ తాను దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అక్కడ న్యాయపోరాటం కొనసాగుతుందన్నారు. మరోవైపు 9న జరిగే ఏసీబీ విచారణకు తన న్యాయవాదులతో పాటు హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బుధవారం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. హైకోర్టు నుంచి ఉపశమనం దొరికితే ఏసీబీతో పాటు ఈ నెల 16న ఈడీ విచారణకు కూడా హాజరవుతానని ప్రకటించారు.

2లో



## మాజీలు -మావోయిస్టులు

మావోల దాడులకు బలవుతోంది ఎక్కువగా స్థానికులే

డీఆర్‌జీలో మాజీ నక్సల్స్, ఫైటర్స్‌లో లోకల్ యూత్

ముందుండి నడిపిస్తున్న డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్

2లో

## 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తాం!

బకాయిలు చెల్లించకపోతే నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో సేవలు బంద్

ఆరోగ్యశ్రీ సీఈవోకు నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాల లేఖ

ఏడాదిగా రూ.1000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని వెల్లడి

బకాయిలు రూ.500 కోట్లే.. ఏడాదిలోనే రూ. 920 కోట్లు చెల్లించాం

## భారత్‌లో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు

రూ.25,700 కోట్లు

కృత్రిమ మేధ, క్లౌడ్ ఇన్‌ఫ్రా విస్తరణకు ఖర్చు పెడతాం

2030 నాటికి కోటి మందికి ఏఐ నైపుణ్య శిక్షణ

'ఎడ్వాంటైజ్ ఇండియా' రెండో విడతలో భాగంగా..

ఏఐ ఆవిష్కరణల రంగంలో భారత్ లీడర్‌గా

ఎదుగుతోంది: మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల

2లో



## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

### ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు

కుప్పం: మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు'







# సుప్రీంలో న్యాయపోరాటం

మంగళవారం రాత్రి కేటీఆర్ బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసంలో పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'చట్టంపై గౌరవంతో ఏసీబీ విచారణకు సోమవారం న్యాయవాదితో కలిసి వెళ్లి 45 నిమిషాలు ఎదురుచూశా. లగచర్ల కేసులో పట్నం నరేందర్‌రెడ్డి ఇవ్వని స్టేట్‌మెంట్‌ను కూడా ఇచ్చినట్లుగా మీడియాకు లీకులు ఇచ్చారు. దీనిని దృష్టిలో పెట్టుకుని న్యాయవాదుల సమక్షంలో విచారణ జరగాలని కోరుకుంటే నా హక్కులకు భంగం వాటిల్లేలా చేశారు. న్యాయవాదుల సమక్షంలోనే ఏసీబీ విచారణ జరగాలని కోరుతూ హైకోర్టుకు వెళ్తున్నా. ఏసీబీ తప్పుడు ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయమంటూ నేను వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేస్తే నాకు ఉరిశిక్ష వేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చంకలు గుద్దుకుంటున్నారు. ఫార్ములా%-%ఈ వ్యవహారంలో అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పెట్టకుండా సీఎం పారిపోయాడు. రేవంత్.. మొగోడైతే తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ప్రత్యక్ష చర్చ పెట్టాలి. అవినీతిపరులు, రూ.50 లక్షల సంచులతో దొరికిన బ్రోకర్లు, దొంగలకు ప్రతి పనిలో అవినీతి కనిపిస్తుంది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా నా మీద లొట్టపీసు కేసు పెట్టి చిట్టినాయుడు పైశాచిక, శునకానందం పొందుతున్నాడు. సీఎం నోట వచ్చేది వేదవాక్కులు, సీఎం ఆఫీసు నుంచి వచ్చే లీకులు సూక్తులు కాదు. దుర్మార్గుల నుంచి చట్టపరమైన రక్షణ కోరితే కాంగ్రెస్ నేతలు ఆగమవుతున్నారు. కొందరు మంత్రులు న్యాయమూర్తుల తరహాలో శిక్షలు వేస్తున్నారు..'అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నేను అణాపైసా అవినీతికి పాల్పడలేదు**

'ఫార్ములా %-%ఈ రేస్‌లో అణాపైసా అవినీతి జరగలేదు. నేను అణాపైసా అవినీతికి పాల్పడలేదు. హైకోర్టు విచారణకు మాత్రమే అనుమతించింది, కుంభకోణం అని ఎక్కడా చెప్పలేదు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మేఘా ఇంజనీరింగ్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట రూ.4,600 కోట్లు పనులు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి మేఘా సంస్థ ఎలక్టొరల్ బాండ్లు ఇవ్వడం క్విడ్ ప్రోకో కిందకు వస్తుందా లేదా మంత్రి పొంగులేటి చెప్పాలి.

మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీటి తరలింపు, మూసీ సుందరీకరణ పనులు కూడా మేఘా సంస్థకు ఇస్తున్నట్లు సమాచారం వ చ్చి%శీ%ది. ఓ కాంట్రాక్టర్ మంత్రి, ఓ బ్రోకర్ ముఖ్యమంత్రి దీనికి సమాధానం చెప్పాలి..'అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తోందని విమర్శించారు.

**కేటీఆర్ నివాసానికి పార్టీ నేతలు**

కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు కేటీఆర్ నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ కవిత కూడా అక్కడికి చేరుకుని పార్టీ నేతలతో మాట్లాడారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ గుప్తా నేతృత్వంలోని బీఆర్ఎస్ లీగల్ టీమ్‌తో కేటీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. 35 పేజీల కోర్టు తీర్పును లీగల్‌టీమ్ అధ్యయనం చేయడంతో పాటు హైకోర్టులో కేటీఆర్ తరపున వాదించిన సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ దవేతో ఫోన్‌లో చర్చించారు. ఏసీబీ, ఈడీ తాజా నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని న్యాయవాదులు సూచించినట్లు సమాచారం.

**ఇంతకంటే బలంగా తిరిగి వస్తా: కేటీఆర్**

'నా మాటలు గుర్తు పెట్టుకోండి.. ఈ ఎదురుదెబ్బ నుంచి ఇంతకంటే బలంగా తిరిగి వస్తా. మీ అబద్ధాలు నన్ను పడగొట్టలేవు. మీ విమర్శలు నా స్థాయిని తగ్గించలేవు. నా లక్ష్యాన్ని మీ చర్యలు అడ్డుకోలేవు. మీ అరుపులు, పెడ‘బ్బలు నా గొంతు నొక్కలేవు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి బాటలు వేస్తాయి. నిజం ఎప్పటికైనా గెలిచి తీరుతుంది. ప్రపంచమంతా త్వరలో దీనిని చూసి తీరుతుంది. మన న్యాయ వ్యవస్థపై నాకు అచంచల విశ్వాసం ఉంది. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది..'అని కేటీఆర్ 'ఎక్స్'వేదికగా పేర్కొన్నారు.



# కొత్త మెట్రోలకు ఏప్రిల్‌లో టెండర్లు

(మొదటి పేజీ తరువాయి)

మార్చిలోగా డీపీఆర్‌లు (సమగ్ర ప్రాజెక్టు నివేదికలు) పూర్తి చేసి, కేంద్రం నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం మంగళవారం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం%-%ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ), జేబీఎస్%-%శామీర్‌పేట మెట్రో (22 కి.మీ), ప్యారడైజ్%-%మేడ్చల్ మెట్రో (23 కి.మీ) మార్గాలకు సంబంధించిన భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించే సమయంలోనే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలని చెప్పారు. మేడ్చల్ మార్గంలో జాతీయ రహదారిపై ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్‌లను దృష్టిలో ఉంచుకుని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైంతన త్వరగా ప్రారంభించాలని కూడా అధికారులను సీఎం ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకేచోటు నుంచి ప్రారంభమయ్యేలా చూడాలని, అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

ఢిల్లీ అసెంబ్లీలోని 70 స్థానాలతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని మికిపూర్, తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్) అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు సైతం ఇదే షెడ్యూల్ ప్రకారం జరుగుతాయి. అసెంబ్లీ షెడ్యూల్ విడుదల కావడంతో ఢిల్లీలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. కాగా, ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాల్లో 58 జనరల్ స్థానాలు, మరో 12 రిజర్వ్‌డ్ స్థానాలు. ఇక్కడ మొత్తం 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారు. ఎన్నికల కోసం 13 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

**ఈవీఎంలపై ఆరోపణలు నిరాధారం: సీఈసీ**

ఈవీఎంలలో చెల్లని ఓట్లకు, రిగ్గింగ్, ట్యాంపరింగ్‌కు అవకాశమే ఉండదని, ఇదే విషయాన్ని హైకోర్టులు, సుప్రీంకోర్టులు 42 సార్లు స్పష్టం చేశాయని రాజీవ్ కుమార్ తెలిపారు. ఇప్పటికి 67 వేల వీవీప్యాట్లలోని 4.5 కోట్ల స్లిప్పులను లెక్కించగా, ఒక్క ఓటు కూడా తేడా రాలేదని అన్నారు. కాగా, ఢిల్లీలో ఓట్ల తొలగింపుపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా తప్పని ఆయన పేర్కొన్నారు. భారత్‌లో త్వరలో ఓటర్ల సంఖ్య వంద కోట్లు దాటి కొత్త రికార్డును సృష్టించబోతున్నదని రాజీవ్ కుమార్ తెలిపారు.

**రిటైర్‌మెంట్ తర్వాత హిమాలయాలకు..**

సీఈసీ రాజీవ్ కుమార్ ఫిబ్రవరి 18న రిటైర్ కానున్నారు. రిటైర్‌మెంట్ తర్వాత తాను నాలుగైదు నెలల పాటు హిమాలయాల్లో గడుపుతానని ఆయన చెప్పారు. హిమాలయాల్లో ఏకాంతంగా ఉంటానని, తనను తాను చదువుకుంటానని ఆయన పేర్కొన్నారు. తాను చెట్టు కింద చదువుకున్నానని, తనలాంటి పిల్లలకు చదువు చెప్తానని తెలిపారు.

# మాజీలు -మావోయిస్టులు

భద్రాద్రి కొత్తగూడెం: బస్తర్ అడవుల్లో యాంటీ నక్సల్స్ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. సీఆర్‌పీఎఫ్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్, సీఆర్‌పీఎఫ్%-%కోబ్రా, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్, బస్తర్ ఫైటర్స్, దంతేశ్వరి ఫైటర్స్ తదితర సాయుధ బలగాలు సంయుక్త ఆపరేషన్లు చేస్తూ బస్తర్ అడవుల్లోకి చొచ్చుకుపోతున్నాయి. అయితే భద్రతా దళాలపై మావోయిస్టులు జరిపే దాడుల్లో ఎక్కువగా స్థానికులతో కూడిన డీఆర్‌జీ యూనిట్ జవాన్లే హతమవుతున్నారు. తాజా ఘటనలో బస్తర్ ఫైటర్స్ కూడా ఉన్నారు. దేశంలోని విప్లవ శక్తులన్నీ కలిసి 2004లో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)గా ఏర్పడ్డాయి. నేపాల్ నుంచి శ్రీలంక వరకు రెడ్ కారిడార్ లక్ష్యంగా ముందుకు కదిలాయి. దీనికి ప్రతిగా ప్రభుత్వం 2005లో స్థానిక యువతతో సల్వాజుడుం (శాంతి దళం) పేరుతో సాయుధ దళాలను ఏర్పాటు చేసింది. 007లో మావోయిస్టులు జరిపిన దాడిలో ఏకంగా 55 మంది పోలీసులు చనిపోయారు. ఇందులో 31 మంది సల్వాజుడుం వారే ఉన్నారు. 2008లో ఒడిశా బలిమెల వద్ద జరిగిన దాడిలో 37 మంది గ్రేహౌండ్స్ పోలీసులు హతమయ్యారు. 2007 ఏప్రిల్ 25న చింతల్నార్ దగ్గర బాంబుదాడితో పాటు అంబూష్ ఎటాక్ జరిపారు. ఈ ఘటనలో ఏకంగా 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. సల్వాజుడుం, గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్ ఇలా ఏ రూపంలో బలగాలు దండకారణ్యంలోకి వెళ్లినా చేదు ఫలితాలే వచ్చాయి. దీంతో జనంలో జనంలా కలిసిపోయి గెరిల్లా యుద్ధతంత్రంతో మావోలు జరిపే దాడులను సమర్థంగా ఎదుర్కోవడం ప్రభుత్వ భద్రతా దళాలకు తప్పనిసరిగా మారింది.

## భారత్‌లో మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరు, జనవరి 7: భారతదేశంలో కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ సామర్థ్యాల విస్తరణకు, కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు, యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి.. 3 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.25,700 కోట్ల) పెట్టుబడులు పెట్టనున్నట్టు మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రకటించారు. అలాగే.. తాము చేపట్టిన 'ఎడ్వాంటైజ్ (అఈగఅరీఖీఅ(ఐ)ఎఉ) ఇండియా' కార్యక్రమం రెండో విడతలో భాగంగా వచ్చే ఐదేళ్లలో (2030 నాటికి) కోటి మంది భారతీయులకు ఏఐ నైపుణ్యాలకు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ఏఐ ఆవిష్కరణల విషయంలో భారత్ వేగంగా లీడర్‌గా ఎదుగుతోందని ఆయన కొనియాడారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన.. మంగళవారం బెంగళూరులో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ పెట్టుబడుల ప్రకటన చేశారు. ఈ పెట్టుబడులు దేశవ్యాప్తంగా ఎంతో మంది ప్రజలకు, సంస్థలకు ఉపయోగపడతాయని సత్య నాదెళ్ల ఆశాభావం వ్యక్తం చేశారు. మనదేశంలో ప్రస్తుతం ఉన్న మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్లకు అదనంగా మరొకటి 2026లో అందుబాటులోకి రానుంది. ఆయా డేటాసెంటర్ ప్రాంగణాల్లో క్లౌడ్, ఏఐ మౌలికసదుపాయాలను మైక్రోసాఫ్ట్ ఈ పెట్టుబడుల సాయంతో విస్తరించనుంది. దేశంలో నానాటికీ పెరుగుతున్న ఏఐ స్టార్టప్‌లు, పరిశోధకుల అవసరాలను తీర్చే 'ఏఐ కర్ప్యూటింగ్ ఎకోసిస్టమ్'ను అభివృద్ధి చేయనుంది. మనదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఏఐ ఇన్‌ఫ్రా, డేటాసెంటర్ల అభివృద్ధికి మైక్రోసాఫ్ట్ సంస్థ వందల కోట్ల డాలర్లు గుమ్మరిస్తోంది. ఈ ఒక్క ఏడాదిలోనే ఇలా 8000 కోట్ల డాలర్లు (దాదాపు రూ.6.8 లక్షల కోట్లు) ఖర్చు పెట్టేందుకు ప్రణాళికలు రచించింది.

# 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తాం!

(మొదటి పేజీ తరువాయి)




హైదరాబాద్: పేరుకుపోయిన ఆరోగ్య శ్రీ బకాయిలు వెంటనే చెల్లించకపోతే ఈ నెల 10వ తేదీ నుంచి వైద్య సేవలను నిలిపివేస్తామని ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. బకాయిలు భారీగా ఉండటంతో ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందని తెలిపాయి. ఈ మేరకు మంగళవారం తెలంగాణ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తెన్హా) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేశ్ నేతృత్వంలోని ప్రతినిధులు ఆరోగ్య శ్రీ సీఈవోకు మెయిల్ ద్వారా లేఖ పంపారు. 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని కోరారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కింద రాష్ట్రంలో 368 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉన్నాయి. ఈ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్యం అందించే ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ పథకాలను కూడా చేర్చారు. ఈ పథకాల కింద చేసే చికిత్సలకు అయ్యే ఖర్చును ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ ద్వారా చెల్లిస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.672 కోట్లు ఉన్నాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు అధిక ప్రచారంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ కేసులు పెరిగాయి. రేవంత్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవల కింద ఇప్పటివరకు రూ.920 కోట్లు చెల్లించింది. ఇందులో పాత బకాయి రూ.672 కోట్లు పోను సుమారు రూ. 250 కోట్లు మాత్రమే కొత్తగా ఈ ఏడాది కాలంలో చెల్లించిందన్న మాట. దీంతో బకాయిలు భారీగా పేరుకుపోయాయి. 368 ఆసుపత్రులకు కలిపి సుమారు రూ.1000 కోట్లకు పైగా రీయింబర్స్‌మెంట్ రావలసి ఉందని యాజమాన్యాలు అంటున్నాయి. ఒక్కో ఆసుపత్రికి రూ.50 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు చెబుతున్నాయి. కొన్ని ఆసుపత్రులకు గత సంవత్సరం జనవరి బిల్లులు కూడా ఇప్పటి వరకు రాలేదు. ఈ నేపథ్యంలో 10వ తేదీలోపు బకాయిలు చెల్లించాలని, లేని పక్షంలో ఆ తేదీ నుంచే ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయనున్నట్లు తెన్హా అధ్యక్షుడు వద్దిరాజు రాకేశ్ స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1000 కోట్లు ఉన్నాయన్న వాదనను ఆరోగ్యశాఖ అధికారులు తోసిపుచ్చారు. రూ.500 కోట్ల వరకు ఉంటాయని తెలిపారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఏడాది కాలంలో రూ.920 కోట్లు చెల్లించామని, డిసెంబర్ చివరి వారంలో కూడా రూ.40 కోట్ల బిల్లులను విడుదల చేశామని చెప్పారు.

# సంక్రాంతికి పోదాం.. చలో చలో!




ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు ఉండబోవని, పండగకు వచ్చే ప్రయాణికులు ఒకేసారి తిరుగు ప్రయాణ టికెట్ కూడా రిజర్వేషన్ చేసుకుంటే.. చార్జీలో 10 శాతం రాయితీ ఉంటుందన్నారు. బుధవారం నుంచి ఈ నెల 13 వరకూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఆర్టీసీ 3,900 బస్సులు నడుపుతోంది. హైదరాబాద్ నుంచి ఏపీలోని పలు ప్రాంతాలకు 2,153 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300, విశాఖపట్నం 250, రాజమహేంద్రవరం 230, తిరుపతి 50, చెన్నై నుంచి 42 అదనపు బస్సులు నడుపుతున్నట్లు ఏపీఎసఆర్టీసీ వివరించింది. సంక్రాంతి తర్వాత తిరుగు ప్రయాణానికి జనవరి 16 నుంచి 20 వరకు 3,300 బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. రాష్ట్రంలోనే పెద్ద పండగ అయిన సంక్రాంతికి నగరాలు, పట్టణాల నుంచి సొంతూళ్లకు వెళ్లేందుకు లక్షలాది మంది సిద్ధమవుతున్నారు. ఎలాంటి అదనపు చార్జీల్లేకుండా సురక్షితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి గమ్యం చేరాలని వారిని ఆర్టీసీ కోరింది. ఆన్‌లైన్ ద్వారా ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపింది. కాల్ సెంటర్ నెంబర్ 149 లేదా 0866-2570005 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని సూచించింది.

**తెలుగు రాష్ట్రాల మధ్య ప్రత్యేక రైళ్లు**

సంక్రాంతి సందర్భంగా దక్షిణమధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి రైల్వేస్టేషన్ల నుంచి కాకినాడ, నర్సాపురం, తిరుపతి, శ్రీకాకుళం ప్రాంతాలకు అదనపు ట్రైన్లు అందుబాటులో ఉన్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఈ నెల 11, 15 తేదీల్లో కాచిగూడ నుంచి శ్రీకాకుళం రోడ్(07615)కు సాయంత్రం 5.45కు ప్రత్యేక రైళ్లు బయలుదేరి విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం మీదుగా మరుసటి రోజు ఉదయం గమ్యానికి చేరుకుంటాయి. అవే రైళ్లు ఈ నెల 12,16తేదీల్లో శ్రీకాకుళంరోడ్ నుంచి మధ్యాహ్నం 2.45కు తిరిగి వెళతాయి. మరో రైలు చర్లపల్లి నుంచి జనవరి 8న రాత్రి 7.20కు బయలుదేరి మరుసటి ఉదయం గమ్యం చేరుతుంది. అదే రోజు(9న) మధ్యాహ్నం 2.45కు తిరిగి వెళుతుంది.

## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు.



# కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

## నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

## హామీల అమలుకు వంద కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్ధ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్ధ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

## తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు

## ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి




హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

## వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిరర్ణయం

## మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. అసెంబ్లీకి రావడం రాకపోవడం కేసీఆర్ ఇష్టమన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన ప్రక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు

# బిఆర్ఎస్ శకం ముగిసింది

## వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం



ఆదిలాబాద్,(క్రైమ్ మిర్రర్):తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలో ఖాళీలు

## 65 ఐ.టి, రెండు పీఆర్ఓ ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): :తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65 ఐ.టి. ఇన్స్టక్టర్, ఇద్దరు పీఆర్ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి నుండి ఈనెల 10 వతేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఐ.టి. ఇన్స్టక్టర్లకు ఎంటెక్, బీటెక్, ఎంసీఏ లలో కంప్యూటర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్ లోని దేశోద్దారక భవన్ తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకాస్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.

# గరికపాటిపై అభ్యంతరక ప్రచారాలు

## చట్టప్రకారం చర్యలు తప్పవని బృందం హెచ్చరిక



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆయన బృందం స్పందించింది. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న దుష్ప్రచారం ఆయన కుటుంబసభ్యులతో పాటు అభిమానులను కలత పెడుతోందని తెలిపింది. ఈ మేరకు గరికపాటి సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. 'ఇటీవల కొందరు వ్యక్తులు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లు తప్పుడు ప్రచారంతో పరువు తీస్తున్నారు. గరికపాటిపై వారు చేసిన ఆరోపణలన్నీ నిరాధారం.. సత్యదూరం. వేర్వేరు ఘటనల్లో ఎవరెవరికో చెప్పని క్షమాపణలు చెప్పినట్లుగా పేర్కొంటూ ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారు. అంతటితో ఆగకుండా పారితోషికాలు, ఆస్తుల విషయంలో కూడా అసత్య ప్రచారం జరుగుతోంది. వీటన్నింటినీ మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానళ్లు, సంస్థలపై క్రిమినల్, పరువు నష్టం కేసులు వేస్తాం. ఇకపై అలాంటి దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని పేర్కొన్నారు.

## ఎడిటోరియల్



# త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు

### 180 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు

### అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్

**త్వ**రలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీటర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార

వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ-ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్దా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్దా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.



పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్ధకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా

సిద్దం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల

పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు



# పథకాల అమలు పక్కాగా సాగాలి !

లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజనాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది.


జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంతాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన

రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

(ఆధ్యాత్మిక చింతన)

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

### వైకుంఠ ద్వారదర్శనం కోసం ఏర్పాట్లు



**తి**రుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి

ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.

**2026** వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృథా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది.

# ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి

భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి




ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ (ఈఎం౼) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్ జఇ౼ా-౼ఇఅఊ, చిఎఔఆ౼ా వంటి సాంకేతిక కార్యక్రమాలకు అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయ, విద్యారంగా, సామాజిక సమస్యలపై పోరాటమే ఎజెండా

**విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి.**

**కేంద్రం బడ్జెట్ లో విద్యకు పది శాతం నిధులు కేటాయించాలి. లిఎమ్మెల్సీగా ఉపాధ్యాయ, ఉద్యోగుల గొంతుకగా పనిచేశా. నర్సిరెడ్డి**




**కోదాడ జనవరి 07 క్రైమ్ మిర్రర్ :** ఉపాధ్యాయ విద్యారంగా సామాజిక సమస్యలపై శాసనమండలిలో నిరంతరం పోరాటమే తన ఎజెండా అని ఖమ్మం,వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీగా తన పోరాటంతోనే ఉపాధ్యాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాలు బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మరొకసారి తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కేంద్ర బడ్జెట్ లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాట్లకు 500 కోట్లు గ్రాంట్ గా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు .మధ్యాహ్న భోజన కార్మికుల రేట్లు పెంచాలన్నారు. దీర్ఘకాలికంగా ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. తనకు ఉపాధ్యాయులు అంతా మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే మంగ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, కే జ్యోతి, పాండురంగ చారి తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ సప్లై హామీలీల నిరసన, అరెస్ట్ చేసిన కోదాడ పట్టణ పోలీసులు.

**కోదాడ జనవరి 07 క్రైమ్ మిర్రర్ :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఉన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీలోని, MLC పాయింట్ వద్ద, సివిల్ సప్లై హమాలి కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో, గత ఏడు రోజుల నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. పెంచిన హమాలి రేట్లను తక్షిణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. సివిల్ సప్లై కార్మికులు నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో నిత్యం పని చేసే హమాలీలని కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకొచ్చి, లారిలోకి లోడింగ్ చేయడాన్ని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, సివిల్ సప్లై హమాలీలను కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో హామిలీలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హమాలి కూలీలపై చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఏ విధంగా అయితే హమాలీ రేట్లను ఇచ్చారో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిధంగా, కొనసాగించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ప్రభుత్వం రిపోర్టర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**అర్హత కల్గిన అందరికి ఇండ్ల స్థలాలు,అక్రిడేషన్ కార్డ్స్ ఇవ్వాలి**

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విలేకరులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నేరేడుచర్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ గౌడ్ అన్నారు.మంగళవారం నేరేడుచర్ల మండలం కేంద్రంలో ప్రెస్ క్లబ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పెద్ద పత్రికలు చిన్న పత్రికలను తేడా లేకుండా మీడియా లో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకి ఇండ్లు ఇప్పించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.చిన్న, పెద్ద మీడియా అని తేడా లేకుండా పనిచేస్తున్న ప్రతీ జర్నలిస్టును గుర్తించి అక్రిడిటేషన్ కార్డులు వెంటనే అందరికి ఇవ్వాలన్నారు.ఎంప్యానెల్ ఉన్న మీడియాను మాత్రమే గుర్తించి మిగతా మీడియాను గుర్తించకపోవడం విచారకరమన్నారు. ఈనాడు చిన్న మీడియా పెద్ద మీడియా తేడా లేకుండా సమాచారం అందుకున్న వెంటనే అధికారులు ప్రజా ప్రతినిధులు పనులు చేస్తున్న సంగతి గుర్తు చేశారు.మీడియా ఏదైనా రాసిన సమాచారం అందిస్తున్న జర్నలిస్టులను గుర్తించి అక్రిడిటేషన్ లతో పాటు ఇంటి స్థలాలు ప్రత్యేక డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సమాచార ప్రసార శాఖ కమీషనర్ లు స్పందించి కొందరికి మాత్రమే కాకుండా అందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేకరులు క్లబ్ గౌరవ సలహాదారులు కొప్పు సోమేశ్వర్ గౌడ్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఉట్కూరి సైదులు, ఉపాధ్యక్షులు,వివిధ పత్రికల విలేకరులు పాల్గొన్నారు.



## మహిళ దారుణ హత్య

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఓ మహిళను గొంతు నులిమి హత్య చేసిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాదుకు చెందిన కృష్ణప్ప, మొగులమ్మ(40) భార్యభర్తలు. వీరు బతుకుదెరువు కోసం హైదర్షాకోట్ నర్సారెడ్డి కాలనీలోని ప్లాట్ నెంబర్ 12లో గల గుడిసెలో ఉంటున్నారు. ఈ నెల 7వ తేదీన గుడిసెలో మొగులమ్మ హత్యకు గురైన కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకోని వివరాలను సేకరించారు. ఆమెకు తెలిసిన వ్యక్తి గానీ, ఇంకొక వ్యక్తి గాని ఆమెతో జరిగిన ఘర్షణ వల్ల ఆమె మెడకు కండువా బిగించి హత్య చేసినట్లు గుర్తించారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ కి ఘన సన్మానం

**పిట్లం క్రైమ్ మిర్రర్:** బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ జన్మదినం సందర్భంగా సోమవారం సాయంత్రం తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత,బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి,ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ని హైదరాబాద్ కార్యాలయంలో కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి గజా మాల,శాలువా కప్పి ఘనంగా ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత,బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇన్చార్జి ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి,బీసీ రాజ్యాధికార సమితి జిల్లా నాయకులు బాబా,పిట్లం మండల నాయకులు అశోక్ రాజ్,జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై మల్లేష్




**కోదాడ,జనవరి 07 క్రైమ్ మిర్రర్ :** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు కోదాడ ఖమ్మం క్రాస్ రోడ్ నందు వాహనదారులకు కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ రోడ్ సేఫ్టీ పై పలు అంశాల అవగాహన సూచనలను తెలియజేశారు. రోడ్డు భద్రత విషయంలో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు చేశారు. ప్రజలు అర్ధరాత్రి దాటిన తర్వాత అతివేగంతో ప్రయాణాలు చేయరాదని, సురక్షితమైన ప్రయాణం కోసం హెల్మెట్ ధరించాలన్నారు. కోదాడ పరిధిలోని పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతాయని, ప్రజలు మద్యం సేవించి వాహనాలు చేయరాదన్నారు. , ప్రజలందరూ సురక్షితంగా ప్రయాణించి తమ గమ్యస్థానాలను చేరుకోవాల్సిందిగా సూచించారు వారితోపాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## హత్నూరలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




**నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి:** హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 07 : హత్నూర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి మరియు శాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని 114 మంది లబ్ధిదారులకు ఒక్క కోటి 14 లక్షల 13 వేల 224 రూపాయలు పంపిణి చేశారు. బీసీ లకు 72 చెక్కులను గాను ?.72,08,352, ఎస్సీ లకు 20 చెక్కులను గాను ?.20,02,320. ఎస్టీ లకు 5 చెక్కులను గాను ?.5,00580. ఈబీసీ లకు 3 చెక్కులను ?.3,00348. మైనారిటీ లకు 14 చెక్కులను గాను ?.14,01624.ల చెక్కుల అందజేశామన్నారు, గత ప్రభుత్వంలో కేసీఆర్ పేద బడుగుల కుటుంబాలకు ఆడపిల్లలు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలను అమలు చేసిందని అన్నారు. పేద కుటుంబంలో ఉన్న ఆడపిల్లలకు తల్లి దండ్రులకు భారం కాకుండా ఎంతో కొంత ప్రభుత్వం ఆదుకోవాలని లక్ష 16 వేల రూపాయలు అందజేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష 16 తో పాటు తులం బంగారం ఇస్తామని ప్రజలను మోసం చేసిందన్నారు, తులం బంగారం ఇచ్చేవరకు ప్రజల తరఫున పోరాడుతానని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, దావుద్ హైమాద్, దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, మాయిని శ్రీకాంత్, వీరేందర్, కృష్ణ, మధు, కిషోర్ మండల ప్రజా ప్రతినిధులు హాజరుకావడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సుని తాలక్ష్మారెడ్డి బిఆర్ఎస్ సభ్యత్వం కార్యకర్తలకు ఒక గొప్పవరం లాంటిదన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోవింద్రాజుపల్లి గ్రామానికి చెందిన పంబళ్ళ భాగ్య కు బిఆరెస్ పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కును పంబళ్ల కృష్ణ కు బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణగౌడ్ అందజేశారు.

## ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు చెత్తను అందించాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**




**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ పీరంచెరువు, 14వ డివిజన్‌లోని హిమగిరినగర్, 15వ డివిజన్‌లోని శాంతినగర్ కాలనీలలో చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం డోర్ టూ డోర్ చెత్తను సేకరించాలన్నారు. ప్రజలు ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు చెత్తను అందించాలన్నారు. రోడ్లకు ఇరువైపుల, ఖాళీ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామాంజులు, సుభాష్, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అనడానికి ఇంతకన్నా నిదర్శనం కావాలా

## బీజేపీ కార్యకర్తలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## బీజేపీ సీనియర్ బొక్క బాల్‌రెడ్డి





గండిపేట్(క్రైం మిర్రర్): రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు అనడానికి ఈ ఘటన ప్రత్యక్ష నిదర్శనం అని బీజేపీ సీనియర్ నాయకుడు బొక్క బాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన దుర్ఘటనలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వరు తపలై బలమైన గాయం కావడంతో వారిని హుటాహుటిన నాంపల్లి కేర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆయనను బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేంలతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బొక్క బాల్‌రెడ్డి మాట్లాడుతూ మజ్లీస్ పార్టీ షేక్ హడావిడి పై తాము నిరసన తెలిపితే తమను అరెస్టు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ గూండాలు దాడి చేస్తే పోలీసులు అసలు వారిని అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. పోలీసు ప్రధాన కార్యాలయం, సెక్రటేరియట్, అసెంబ్లీ లాంటి ప్రాంతాలు కూతవేటు దూరంలో ఉండగా దాడి విషయం పోలీసులు ముందే తెలుసుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు. దాడి జరిగిన తర్వాత కూడా పోలీసులు కేవలం బీజేపీ కార్యకర్తలని భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం పోలీస్ వ్యవస్థకే మాయని మచ్చ అని మండిపడ్డారు. దాడి చేసిన వారు కాంగ్రెస్ కార్యకర్తలు అని, ఇలా దాడి చేయకూడదు అని టీపీసీసీ అధ్యక్షులు ప్రకటించడం కన్నా పోలీసులకి ప్రత్యేక్ష సాక్షంగా కావాలా అని ప్రశ్నించంఆరు. టీపీసీసీ అధ్యక్షుని మాటల ద్వారా వారు కాంగ్రెస్ కార్యకర్తలు అని తేలిందన్నారు. ఈ కుట్ర అంతా గాంధీభవన్‌లో ప్లాన్ చేసింది అని, కాబట్టి పోలీసులు వెంటనే గాంధీభవన్ని తమ ఆధీనంలోకి తీసుకోని ఈ కుట్ర ఎలా జరిగిందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సెక్షన్ 30 అమలు అనేది కేవలం బీజేపీ నాయకులకేనా లేక అందరికి వర్తిసుదా అనేది హైదరాబాద్ పోలీస్ కమీషనర్ వారు తెలియజేయాలని కోరారు. గాయపడ్డ కార్యకర్తలు అధైర్యపడవ్దని ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు.

# శేర్లింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కై కృషి చేస్తాం...

**లింగంపల్లి మార్కెట్ అభివృద్ధికి, రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య పరిష్కారం కి కృషి చేస్తాం...**





**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికె పూడి గాంధీ , జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి , డిప్యూటీ కమీషనర్ ముకుంద రెడ్డి లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపధకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ. 4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, సుందరికరణ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధం అయ్యేలా మేయర్ గారు ఫోన్లో మాట్లాడి చర్యలు చేపట్టమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను మేయర్ , ఎమ్మెల్యే లకి కార్పొరేటర్ వివరించారు, రోడ్డు వైడింగ్ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్ హెచ్ ఓ డీస్, ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ గౌరవ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు హబీబ్ భాయ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొండల్ రెడ్డి, పురం విష్ణువర్ధన్ రెడ్డి, రాంచందర్, పవన్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, రాజు, లాల, మోహిద్, అజీమ్, రాంచందర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత ప్రమాణాలు పాటిస్తు అభివృద్ధి పనులు చేపట్టాలి-కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** నాణ్యత ప్రమాణాలు పాటిస్తు అభివృద్ధి పనులను చేపట్టాలని అవి ప్రజలకు నాలుగు కాలాల పాటు అందుబాటులో ఉండే విధంగా పనులు చేయాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోన బాలాజీనగర్, లక్ష్మిగూడ, బృందావన్ కాలనీలలో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా జరుగుతున్న భూగర్భ డ్రై నేజీ పైపులైన్ పనులను జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా చూడాలని ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం రేణుక, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జనార్ధన్, హనుమంత్‌రెడ్డి, తలారి చిన్న, పాండు, రంజిత్‌సింగ్, రాజు, శంకర్, స్థానికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ**

**ఆరాంఘర్‌లోని ఎంఎస్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు**





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకోని వాటిని సక్రమంగా పాటించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ సూచించారు. ఆరాంఘర్ చౌరస్తాలోని ఎంఎస్ జూనియర్ కళాశాలలో ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమనిబంధనలను పాటించాలని అన్నారు. రోడ్డును దాటాలంటే తప్పనిసరిగా జీబ్రా లైన్ వద్ద దాటాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్‌లు ధరించి వాహనాలను నడపాలన్నారు. ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. భద్రత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 300 మంది విద్యార్థులకు రెండు షిఫ్టులుగా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రై నింగ్ ఇన్సిటిట్యూట్ నుంచి వచ్చిన సిబ్బంది ట్రాఫిక్ సూచికలు తదితర వాటిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పర్‌పల్లిలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో నేడు వాహనాల వేలం

గండిపేట్(క్రైం మిర్రర్): శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను బుధవారం వేలం వేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పర్‌పల్లిలోని స్టేషన్ ఆవరణలో మధ్యాహ్నం 12 గంటలకు ఈ వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ రెండు ఆటోలు, 13 ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు సూచించారు. ఆసక్తి గల వారు ఉప్పర్‌పల్లిలోని స్టేషన్ ఆవరణలో వాహనాలను పరిశీలించుకోవాలని సూచించారు.

## అయ్యప్ప స్వాముల మహా పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేయండి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మండల కేంద్రం లోని అంగడి బజార్ లోని వేణుగోపాల స్వామి దేవాలయం సన్నిధి లో బుధ వారం అయ్యప్ప స్వాములకు, భక్తులకు మహా పడిపూజ మహా కార్యక్రమం గజ్జల కృష్ణారెడ్డి అనంతలక్ష్మి దంపతుల కుమారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు గజ్జెల శివారెడ్డి నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు నిత్య అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పై కార్యక్రమాలలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా పడిపూజ, నిత్య అన్నప్రసాద కార్యక్రమం విజయవంతం చేయ గలరని కోరారు.

## కాంగ్రెస్ నాయకులు రౌడీల్లాగా వ్యవహరిస్తున్న తీరు హేయమైనది

**ఇలాంటి దాడులను చూస్తూ ఊరుకోం**

**రాజేంద్రనగర్ అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ బి.శివకుమార్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** కాంగ్రెస్ నాయకులు రౌడీల్లాగా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో దాడి చేయడం హేయమైన చర్య అని రాజేంద్రనగర్ అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ బి.శివకుమార్ అన్నారు. బీజేపీ కార్యాలయంపైన, బీజేపీ నాయకులు, కార్యకర్తలపైన కాంగ్రెస్ రౌడీలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రౌడీల్లాగా వ్యవహరిస్తూ రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయన్నారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం అన్నారు. బీజేపీ నాయకులు, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్‌పైన కార్యకర్తలపైన దాడులకు పాల్పడ్డారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి రాజకీయాలకు మేం పూర్తిగా వ్యతిరేకం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి కక్షపూరిత, ద్వేషపూరిత రాజకీయాలు రాష్ట్రంలో పెరిగిపోయాయన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో ప్రజల్లో ఆదరణ కొల్పోతున్న తరుణంలో అసహనంతో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందని దాడులు చేసి సంస్కృతిని మార్చుకోవాలని హెచ్చరించారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవి ఫుడ్స్ ప్రై వేట్ లిమిటెడ్ యూనిట్ 3 యాజమాన్య సంస్థ 20 వేల నగదు అందజేత

**గండిపేట్(క్రైం మిర్రర్):** సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని రవి ఫుడ్స్ ప్రై వేట్ లిమిటెడ్ యూనిట్ 3 యాజమాన్య సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. మంగళవారం పద్మశాలిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడానికి, వారి విద్య అభ్యున్నతికై పాటుపడడానికి రవి ఫుడ్స్ ప్రై వేట్ లిమిటెడ్ యూనిట్ 3 తరపున విద్యార్థులకు 20 వేల రూపాయల నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం పేద విద్యార్థులే ఉంటారన్నారు. వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు తమవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాంజల మహేష్ రాజ్, కాలనీవాసులు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## తవ్వి వదిలేసిన పనులను త్వరగా పూర్తి చేయాలి

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**గండిపేట్(క్రైం మిర్రర్):** డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ పనుల కోసం తవ్వి వదిలేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జలమండలి వారికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేకించి వారు త్రవ్వి పెట్టిన హుడా కాలనీ, లాలమ్మ గార్డెన్ కూడలి, అంజలి గార్డెన్‌ల వద్ద రహదారుల నిర్వహణ సరి చేయాలని, క్యాండిట్, సుందర్ గార్డెన్ లీకేజీలు సరి చేయాలని జలమండలి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి జలమండలి అధికారులు డిఈ, ఏఈలను కలిసి విన్నవించినట్లు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, గుట్టమీది నరేందర్, గోరికంటి విఠల్, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, కిరణ్, షేక్ ఆరీఫ్, అరిఫ్ మొహమ్మద్, బొడ్డు శ్రీధర్, విజయలక్ష్మి, సుమ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అధికార మదంతో వీధి రౌడీల్లా రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్**



గండిపేట్(క్రైం మిర్రర్): నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్ మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చూస్తు ఊరుకోరన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకోని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామన్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిచ్చి వేషాలు పనిచేయవన్నారు. పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బీజేపీ కార్యాలయంపై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నాం

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

## నార్సింగి మున్సిపాలిటీలో రూ.5.60 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమవంతు బాధ్యతగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 5.60 కోట్లతో మంగళవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంచిరేవులలోని ఇందిరమ్మ కాలనీలో రూ.కోటి రూపాయలతో యూజీడీ, వీడీసీసీ రోడ్డు, రూ.30 లక్షలతో శ్మశానవాటిక అభివృద్ధిధ, రూ.30 లక్షలతో రోడ్డు, బీజేఆర్ కమ్యూనిటీ హాల్ నిఇర్మాణం, రూ.30 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీహాల్ నిర్మాణం, నార్సింగిలోని బాలాజీనగర్‌లో రూ.2 కోట్లతో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం, నిసార్ హెూటల్ వద్ద వీడీసీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.15 లక్షలు, మంచిరేవులలోని 10వ వార్డులో శ్మశానవాటిక అభివృద్ధి కోసం కోటి రూపాయలు, సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు డివైడర్ నిర్మాణ పనులకు రూ.40 లక్షలు, గండిపేట సర్కిల్ నుంచి హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ వరకు వీధి దీపాల కోసం రూ.15 లక్షల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ కోట్లాధి రూపాయలను వెచ్చించి ప్రజా అవసరాలను తీరుస్తున్నామన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకోని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు ఎప్పటికప్పుడు మంజూరవుతున్నాయన్నారు. ప్రజాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి,నార్సింగి మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్‌బాబు, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి వ్యవసాయ కమిటి చైర్మన్ వేణుగౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్ ,ప్రవళిక కిరణ్, గోపాల సునీత గణేష్, గున్నాల అమరేందర్, లంకల పద్మ, కోట గారి ఉషారాణి, కిరణ్, రాము, కూతటి నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రేమ్, దుబ్బ లక్ష్మణ్, శ్రీరాములు, రవి, ప్రవీణ్‌యాదవ్, నర్సిహులు, హరి శంకర్, డి ఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ వ్యాఖ్యలు హాస్యాస్పదం...

## ప్రజాస్వామ్యంలో దాడులు సరికావు...

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్...



**జగిత్యాలజిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి :తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఐదు సంవత్సరాల కాలంలో ఎప్పుడైనా అమలు చేయవచ్చు అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఇవి చేతగాని పరిపాలనకు నిదర్శనం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ధర్మపురి మాజీ అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం విమర్శించారు. గత ప్రభుత్వం హామీల అమలులో విఫలం అయినందునే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారనే విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. హామీల అమలు కోసం బిజెపి పోరాటం చేస్తే జీర్ణించుకోలేక అధికారం ఉందనే అహంకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ కార్యాలయం పై కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగడం సరికాదని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు సిగ్గుచేటని అన్నారు. ఆరు గ్యారంటీలలో మూడు గ్యారంటీలు సంపూర్ణంగా అమలు చేశామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమా సవాల్ విసిరారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల గల పల్లెలకు ఇంతవరకు పచ్చ బస్సు సౌకర్యం కూడా లేదని అలాంటప్పుడు ఉచిత బస్సు ప్రయాణం సంపూర్ణంగా ఎలా అమలైనట్లు అవుతుందని ప్రశ్నించారు. అంతేగాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బస్సుల సంఖ్యను కుదించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలు విషయములో ప్రజల దృష్టిని మళ్లించడానికి పార్లమెంటులో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి దళిత సంఘాల నాయకులతో నిరసనలు చేయించడం సరికాదన్నారు. అంబేద్కర్ గారిని అవమానించింది కాంగ్రెస్ పార్టీయే అని అందులో రెండు సార్లు పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో నెహ్రూ ఇంట్లో పని మనిషిని పోటీకి దింపి ఓడించిందన్నారు. చివరకు భారతరత్న ప్రకటించి కూడా ప్రధానం చేయకుండా అగౌరవపరిస్తే బిజెపి అధికారంలోకి వచ్చాక భారతరత్న ప్రధానం చేసినటువంటి పార్టీ బిజెపి అనే విషయాన్ని దయచేసి దళిత సంఘాలు గుర్తుంచుకోవాలని అన్నారు. హైదరాబాదులోని పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్య వాదులంతా ఈ దాడిని ఖండించాలని అన్నారు. ఇటీవల మల్యాల మండలంలో నులిగొండ సురేష్ అనే కార్యకర్త కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించినందుకు రాత్రంతా మల్యాల పోలీస్ స్టేషన్లో ఉంచి ఇబ్బందులకు గురి చేశారని ఈవిషయమై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు దాడులు కొత్త కాదని నరహంతకు నక్సలైట్ల తూటాలకు భయపడని చరిత్ర భారతీయ జనతా పార్టీకి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తే బిజెపి పార్టీ ప్రతిదాడులు చేయడానికి సిద్ధంగా ఉందని కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో దాడులు సరికాదనే నైతిక విలువలకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్ మండల నాయకులు అనుమాండ్ల రాఘవరెడ్డి, ఉట్కూరి శ్రీనివాస రెడ్డి,లక్కాకుల వెంకటేష్, చెవులమద్ది శేఖర్,బోయపోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన ద్విచక్ర వాహన దారుడు

**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వచ్చే ఆటోను ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళ వారం నాంపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన రహదారిపై సాయంత్రం ఎదురుగా వస్తున్న ఆటోను చింతపల్లి మండలానికి చెందిన రాము అనే వ్యక్తి మద్యం సేవించి నాంపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తున్న వాహనదారుడు ఆటోను ఢీకొనడంతో తీవ్రంగా గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు వెంటనే 108కు ఫోన్ చేయగా వ్యక్తిని నాంపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు. గాయలైన వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.



# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి...!

## ఎల్లకొండలో ఘనంగా మైసమ్మ ఉత్సవ వేడుకలు...!

## ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామంలో మైసమ్మ ఉత్సవ వేడుకలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో దైవమార్గాన్ని మించింది మరొకటి లేదన్నారు.అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని,ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని మైసమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపన

## హజరుకానున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్.

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను బుధవారం నిర్వహిస్తున్నట్లు కమీషనర్ ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ హజరుకానున్నారన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అల్కాపూర్‌లో పార్కు అభివృద్ధి కోసం రూ.104.00 లక్షలు, స్పెక్ట్రమ్ విల్లాస్ ప్రాంతంలో బాక్స్ కల్వెట్ నిర్మాణానికి రూ.50 లక్షలు, యానిమల్ కేర్ సెంటర్ నిర్మాణానికి రూ.50 లక్షలు, ఆలీజాపూర్ నుంచి హెచ్‌ఆర్‌సీ వరకు సెంట్రల్ లైటింగ్ కోసం 35 లక్షలు, ఫ్రెండ్స్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు 50 లక్షలు, పోచమ్మ కాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం రూ.65 లక్షలు, లోఇనగర్ పార్కు అభివృద్ధి కోసం రూ.127.50 లక్షలు, అభివృద్ధి కోసం 25 లక్షలతో కూడిన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్‌తో కలిసి ముఖ్య అతిధిగా హజరై ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

# నరసింహ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన: నాంపల్లి మాజీ జడ్పిటిసి ఏవి రెడ్డి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలం పరిధిలోని టి పి గౌరారం గ్రామానికి చెందిన తన్నీరు నరసింహ మృతి చెందిన విషయం తెలుసుకున్న నాంపల్లి మాజీ జెడ్ పి టి సి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి మృతుని పార్థివ దేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యుల పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, గొర్ల వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు గెల్వాల్ రెడ్డి, తన్నీరు వెంకటయ్య, అంజయ్య, మల్లయ్య, కాశి తదితరులు నివాళులర్పించారు.

# వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన విజయవంతం చేయండి. ఎమ్మార్పీఎస్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ...!



**జగిత్యాల బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతుకలతో మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల పట్టణ అధ్యక్షులు బొల్లారపు దివాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాటం సాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు తమ పోరాటం సాగిస్తామన్నారు. మాదిగల అస్తిత్వం కోసం ఫిబ్రవరి 7 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జగిత్యాల నియోజకవర్గం మాదిగ,మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గం ఇంచార్జ్ చిర్ర లక్ష్మణ్ జగిత్యాల నియోజకవర్గ కో కన్వీనర్ పొడేటి సునీల్, రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్, టౌన్ గౌరవ అధ్యక్షులు సంగెపు ముత్తు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన గొల్లపల్లి పోలీసులు...!



**జగిత్యాలజిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** :గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలో జగిత్యాల చెందిన సాయికుమార్ అనే వ్యక్తి వద్ద నుండి 270 గ్రాముల గంజాయి నీ స్వాధీన పరుచుకొని, అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసిన గొల్లపెల్లి ఎస్ ఐ సతీష్ ను మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. గొల్లపల్లి మండల ప్రజలకు మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలకు తెలియజేయునది మీ గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మిన తాగిన వారి యొక్క సమాచారం గొల్లపల్లి పోలీస్ వారికి (8712656826) తెలియజేయగలరు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలియజేసినారు.



## స్థిరంగా బంగారం ధరలు.. తులం ఎంతంటే..

ఈక్విటీ మార్కెట్లు ఇటీవల ఒడిదొడుకుల్లో కదలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సేఫ్ అసెట్‌గా భావించే బంగారంలో పెట్టుబడులు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. నిన్నటి ధరతో పోలిస్తే 2025 సోమవారం బంగారం ధరలో ఎలాంటి మార్పు లేదు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈరోజు గోల్డ్ రేట్లు(%+శీశ్రీస ఞ్వ%) ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.72,150 (22 క్యారెట్స్), రూ.78,710 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. ఆదివారం ధరలతో పోలిస్తే ఈ రోజు బంగారం ధర స్థిరంగానే కొనసాగుతుంది. చెన్నైలో సోమవారం 10 గ్రాముల 22 క్యారెట్లు, 24 క్యారెట్ల బంగారం ధరలు వరుసగా రూ.72,150 రూ.78,710గా ఉంది.దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే ఎలాంటి మార్పులేదు. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి(%+శీశ్రీస%) ధర రూ.72,300గా ఉండగా, 24 క్యారెట్ బంగారం ధర రూ.78,860గా ఉంది.



### వైరస్‌తో కుప్పకూలిన

# స్టాక్ మార్కెట్..

## రూ.10 లక్షల కోట్లు నష్టం

చైనాలో కొత్త వైరస్ వ్యాప్తి భయాందోళనకు గురి చేస్తోంది. తాజాగా చైనాలో HMPV వైరస్ వ్యాప్తి నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఈ హెచ్‌ఎంపీవీ వైరస్ భారత్‌కు వ్యాప్తించడంతో ఆందోళన మొదలైంది. బెంగళూరులో ఇద్దరికి ఈ వైరస్ సోకినట్లు నిర్ధారించారు. ఈ వైరస్ కారణంగా స్టాక్ మార్కెట్‌లో కలకలం రేగింది. సెన్సెక్స్ 1,100 పాయింట్లకు పైగా పడిపోగా, నిఫ్టీ దాదాపు 1.4 శాతం పడిపోయింది. ఈ పతనం కారణంగా స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు రూ.10 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో భారీగా అమ్మకాలు జరుగుతున్నాయి.పీఎస్‌యూ బ్యాంకులు, రియల్ ఎస్టేట్ స్టాక్స్, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో భారీ క్షీణత కనిపిస్తోంది. బ్యాంక్ ఆఫ్ బరోడా, పీఎన్‌బీ, కెనరా బ్యాంక్‌లు 4 శాతానికి పైగా క్షీణించాయి. దిగ్గజాలు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్), కోటక్ మహీంద్రా బ్యాంక్‌లలో కూడా పెద్ద క్షీణత ఉంది. ఈ HMPV వైరస్ కారణంగా స్టాక్ మార్కెట్‌లో ఎలాంటి క్షీణత కనిపిస్తుందో కూడా చూద్దాం..చైనాలో వ్యాప్తి చెందిన ఈ వైరస్ ఇప్పుడు భారత్‌కు చేరడంతో ఆందోళల నెలకొంది. దీంతో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమైంది. కర్ణాటకలోని బెంగళూరు నగరంలో రెండు కేసులు నిర్ధారించిన తర్వాత, స్టాక్ మార్కెట్‌లో పెద్ద పతనం కనిపిస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,100 పాయింట్ల మేర క్షీణించింది. దీంతో సూచీ 77,959.95 పాయింట్లకు పడిపోయింది. కాగా ఈ ఉదయం స్వల్ప పెరుగుదలతో 79,281.65 పాయింట్ల వద్ద ప్రారంభమైంది.భారత స్టాక్ మార్కెట్ పతనానికి అనేక కారణాలున్నాయి. విదేశీ పెట్టుబడిదారులు విక్రయించడం నుండి ముడి చమురు ధరల పెరుగుదల వరకు అన్నీ ఇందులో ఉన్నాయి.




# హ్యుందాయ్ క్రెటా.. రూ.13.42 లక్షల కారు..

## కేవలం రూ.5.72 లక్షలకే..!

హ్యుందాయ్ ప్రసిద్ధ SUV క్రెటా అంటే చాలా మందికి ఇష్టమే. డిజైన్ నుండి ఈ వాహనంలో లభించే ఫీచర్ల వరకు ప్రతిదీ అద్భుతమైనది. మీరు కూడా ఈ కారును కొనుగోలు చేయాలనుకుంటే, ప్రస్తుతం కొత్త క్రెటాను కొనుగోలు చేయడానికి మీ వద్ద బడ్జెట్ ఉండని పరిస్థితి ఉంటుంది. ఇలాంటి సమయంలో టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. రూ.13.42 లక్షలు ఉన్న ఈ కారును కేవలం రూ.5.72 లక్షలకే కొనుగోలు చేయవచ్చు.

స్పిన్నీ సమాచారం ప్రకారం.. సెకండ్ హ్యాండ్‌లో హ్యుందాయ్ క్రెటా S పెట్రోల్ వేరియంట్ రూ. 5 లక్షల 72 వేలకు అమ్ముడవుతోంది. కారు 2015 మోడల్ 83000 కిలోమీటర్లు నడిచింది. ఈ సెకండ్ హ్యాండ్ SUVని దాని రెండవ యజమాని విక్రయిస్తున్నారు. ఈ కారును కొనుగోలు చేయడం ద్వారా మీరు జనవరి 2026 వరకు ఇన్సూరెన్స్‌ను కూడా పొందవచ్చు. ఈ కారు ఢిల్లీలోని రాజౌరీ గార్డెన్ ప్రాంతంలో అందుబాటులో ఉంది. Olx సమాచారం ప్రకారం.. హ్యుందాయ్ క్రెటా 2015 మోడల్ S వేరియంట్‌లో రూ. 5.75 లక్షలకు అమ్మకానికి అందుబాటులో ఉంది. ఈ కారును 80,000 కిలోమీటర్లు తిరిగింది. ఈ కారును ఢిల్లీలోని పితంపుర ప్రాంతంలో విక్రయిస్తున్నారు.కార్24 సమాచారం ప్రకారం.. హ్యుందాయ్ క్రెటా E ప్లస్ మోడల్ రూ. 7.42 లక్షలకు అందుబాటులో ఉంది. ఈ సెకండ్ హ్యాండ్ కారు ఢిల్లీలోని రాజౌరి గార్డెన్ ప్రాంతంలో అందుబాటులో ఉంది. ఈ కారు 59,085 కిలోమీటర్లు నడిచింది.

**హ్యుందాయ్ క్రెటా ధర:**

హ్యుందాయ్ అధికారిక సైట్ ప్రకారం, ఈ కారు ధర రూ.10,99,900 (ఎక్స్-షోరూమ్) నుండి రూ. 20,29,800 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. స్పిన్నీలో విక్రయిస్తున్న ఈ వేరియంట్ ధర రూ. 13.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). క్రెటా మైలేజ్ ప్రకారం.. %వాఖఎ% లీటరుకు 17.4 కి.మీ నుండి 21.8 కి.మీ మైలేజీని ఇస్తుంది.ఏదైనా పాత కారును కొనుగోలు చేసే ముందు, కారు కండిషన్, పార్ట్స్, పేపర్‌లను సరిగ్గా వెరిఫై చేయండి. ఈ విషయాలను తనిఖీ చేయకుండా చెల్లింపు చేయడం వలన మీరు చాలా నష్టపోతారు. ఈ వార్త మీ సమాచారం కోసం మాత్రమే. అన్ని తనిఖీ చేసిన తర్వాతే కొనుగోలు చేయడం ఉత్తమం. లేకుంటే నష్టపోయే ప్రమాదం ఉంది.

# తాళి కట్టు శుభవేళ..బహుమతులపై పన్ను భారం ఉండదా?




అందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇక ఈ వారం విషయంలోకి వెళ్తే.. తాళి కట్టు శుభవేళ.. అంతా మంచే జరగాలని కోరుకుంటాం. వధూవరులను ఆశీర్వదిస్తాం. అంతా మంగళప్రదంగా జరగాలని.. కలకాలం కొత్త జంట చల్లగా ఉండాలని కోరుకుంటాం. పెళ్లి సందర్భంలో వధూవరులకు వచ్చే బహుమతులపై పన్ను భారం లేదు. అటువంటి వాటిని ఆదాయంగా పరిగణించరు. ఇప్పుడు ముందు రిసెప్షన్.. తర్వాత పెళ్లి... కాబోయే జంట పందిరిలో నిలబడటం.. మిగతా అందరూ లైన్లో వెళ్లి, వారికి బహుమతులివ్వడం.. తాళి కట్టిన తర్వాత కూడా కొందరు ఇస్తారు. ఏది ఏమైనా సందర్భం 'పెళ్లి' ఒక రోజు అటూ ఇటూ.. పెళ్లి పేరు చెప్పి ఎప్పుడు ఇచ్చినా ఏ ఇబ్బందీ లేదు.

**ఎటువంటి బహుమతులు ఇవ్వొచ్చు..**

నగదు ఇవ్వొచ్చు. దగ్గరి బంధువైతే ఎటువంటి ఆంక్షలు లేవు. బీరకాయ .. బెండకాయ సంబంధం కాదండి. బాదరాయణ సంబంధమూ కాదు. చట్టంలో పొందుపర్చిన నిర్వచనాన్ని గుర్తు పెట్టుకోండి. అలా అని రూ.2,00,000 దాటకండి. పేటీఎంలు, గూగుల్ పేమెంట్లు, చెక్కులు, డీడీలు, ఆర్టీజీఎస్, బదిలీలు, నగ, నట్రా, వెండి, బంగారం, ఆభరణాలు, కుక్కర్లు, వంట సామగ్రి, టీవీలు, ఫ్రిజ్జులు, భూములు, ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్లు, స్థిరాస్తి, షేర్లు, బాండ్లు.. ఎలాగైనా మీ ప్రేమ, అభిమానాన్ని ప్రకటించుకోండి. పుచ్చుకున్న వారికి ఆదాయంగా పరిగణించరు. పన్నుభారం పడదు. పన్ను చెల్లించనక్కర్లేదు. అయితే, కొన్ని ముఖ్యమైన విషయాలు గుర్తుంచుకోవాలి. వధూవరులకు వచ్చే వాటిని ఆదాయంగా పరిగణించరు. అత్తగారి లాంఛనం, ఆడపడుచు కట్నం మొదలైన వాటి మీద ఎటువంటి మినహాయింపు లేదు. కొన్ని పెళ్లిళ్లలో ఈ లాంఛనాలు భారీగా ఉంటాయి. తస్మాత్ జాగ్రత్త. పూర్వకాలంలో పురోహితుడు నలుగురికి వినపడేలా అరిచేవారు. ఫలానా వారింత కట్నం అని.. కొంత మంది తమ పేరు నలుగురికి వినబడేలా చదివించుకునే వారు. ఇప్పుడు బాహాటంగా చదివింపులు లేవు. కవర్లో ఎంతో కొంత పెట్టి.. అది వారి చేతిలో పెట్టి, ఫొటోగ్రాఫర్ వైపు మొగం చూపెట్టి.. భోజనం దిశగా అడుగెట్టి.. ఇంటి దారి పట్టి.. వెళ్లిపోతున్నారు.ఇవి చిన్న మొత్తాలయితేనేం.. అధిక విలువగలవైతేనేం.. పంతులు గారికి ఒక వెయ్యి నూటపదహార్లు ఇచ్చి ఒక పుస్తకం.. పెళ్లి పుస్తకం తెరిపించండి.ఆ పుస్తకానికి పసుపు, కుంకుమ బాగా దట్టించండి. తారీఖు, టైం వేసి.. అందరి పేర్లూ రాయండి. పింకీ, సుబ్బు, పక్కింటి ఆంటీ అని కాకుండా వీలైతే పూర్తి పేరు రాయండి. అలాగే ఫోన్ పేమెంట్లు, గూగుల్ పేమెంట్లు, బ్యాంకులో జమలు, ప్రత్యేక జాబితా రాయండి. బ్యాంకు స్టేట్‌మెంట్‌లో ఈ 'జవాబు'ను హైలైట్ చేయండి. మీరు మీ పెళ్లి పుస్తకంలో వారి పేరు, వీలైతే, సెల్ నంబరు రాయండి. బ్యాంకు స్టేట్‌మెంట్లు భద్రపరచండి.

# పెన్షనర్లకు అదిరిపోయే శుభవార్త.. ఇప్పుడు ఎక్కడి నుంచైనా పెన్షన్!




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) పెన్షనర్లకు శుభవార్త. ఇప్పుడు వారు ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకోవచ్చు. EPFO దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతీయ కార్యాలయాల్లో కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ (CPPS) అమలును పూర్తి చేసింది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. డిసెంబరు, 2024 నాటికి EPFO ?మొత్తం 122 పెన్షన్ పంపిణీ ప్రాంతీయ కార్యాలయాలకు చెందిన 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు సుమారు రూ. 1,570 కోట్ల పెన్షన్ పంపిణీ చేసినట్లు కేంద్రం తెలిపింది.

**దేశంలోని ఏ బ్యాంక్ నుంచైనా విత్‌డ్రా..**

ఈ మార్పు తర్వాత దేశంలోని ఏ బ్యాంకు నుంచి అయినా ఏ శాఖ నుంచి అయినా పెన్షనర్లు తమ పెన్షన్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చని కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా తెలిపారు. ఇప్పుడు ఈపీఎఫ్‌వో పెన్షనర్లు దేశంలోని ఏదైనా ప్రాంతీయ EPFO?కార్యాలయం నుండి తమ పెన్షన్‌ను ఉపసంహరించుకోవచ్చు. దేశంలోని మొత్తం 122 ప్రాంతీయ ఈపీఎఫ్‌వో ??కార్యాలయాల్లో ఈ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ అమలు చేసింది.CPPS వ్యవస్థ జనవరి 2025 నుండి పెన్షనర్ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారినప్పుడు లేదా అతని బ్యాంక్ లేదా బ్రాంచ్‌ను మార్చినప్పుడు కూడా పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌లను (PPO) ఒక కార్యాలయం నుండి మరొక కార్యాలయానికి బదిలీ చేయవలసిన అవసరం లేకుండా భారతదేశం అంతటా పెన్షన్ పొందవచ్చు. పదవీ విరమణ తర్వాత స్వగ్రామానికి వెళ్లే పెన్షన్‌దారులకు ఇది ఎంతో ఊరటనిస్తుంది. కేంద్ర పెన్షన్ చెల్లింపువ్యవస్థ మొదటి పైలట్ ప్రాజెక్టు గత ఏడాది అక్టోబర్‌లో కర్నాల్, జమ్మూ- శ్రీనగర్ ప్రాంతీయ కార్యాలయాలలో 49,000 మందికి పైగా ఈపీఎస్ పెన్షనర్లకు సుమారు 11 కోట్ల రూపాయల పెన్షన్ పంపిణీ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రెండో ప్రయోగాన్ని నవంబర్‌లో 24 ప్రాంతీయ కార్యాలయాల్లో చేపట్టగా, 9.3 లక్షల మందికి పైగా పింఛనుదారులకు రూ.213 కోట్ల పెన్షన్‌ను పంపిణీ చేసినట్లు పేర్కొంది.

పెన్షన్ సేవలను మెరుగుపరిచే దిశగా ఒక మైలురాయి అని, ఈపీఎఫ్‌వో డిసెంబర్‌లో ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ 1995 కింద కొత్త CPPS పూర్తి స్థాయి రోల్ అవుట్‌ను పూర్తి చేసిందని తెలిపింది. ప్రస్తుతం పెన్షన్ పంపిణీ వ్యవస్థలో డీసెంట్రలైజ్డ్‌వ్యవస్థ ఉంది. దీని వల్ల ప్రస్తుతం ఈపీఎఫ్‌వో జోనల్, ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 బ్యాంకులతో మాత్రమే ఒప్పందాలు చేసుకుంది. దీంతో పెన్షన్ ప్రారంభ సమయంలో పెన్షన్‌దారులు ధృవీకరణ కోసం సంబంధిత బ్రాంచ్‌లకు వెళ్లాల్సి ఉండేది. కొత్తగా తీసుకువచ్చిన ఈ పెన్షన్ విధానం వల్ల బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం ఉండదు. అంతేకాదు పెన్షన్ విడుదలైన వెంటనే ఖాతాలో జమ అవుతుంది.

# వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో ఊరట

## బెయిల్ పిటిషన్ విచారణ 20కి వాయిదా



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీలో సంచలనం సృష్టించిన బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను ఈనెల 20కి ధర్మాసనం వాయిదా వేసింది. అప్పటి వరకు తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం అమ్ముకున్న ఘటనలో ఏ6గా పేర్నినాని ఉండగా, ఏ1గా పేర్నినాని సతీమణి జయసుధ ఉన్నారు. గోడౌన్ మొత్తం కూడా జయసుధ పేరుమీద ఉండటంతో మొదటి నుంచి ఈ కేసులో జయసుధ ఉన్నారు. అయితే ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. ఈ విషయం తెలిసిన వెంటనే పేర్నినాని హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న ఈ కేసుపై విచారణ జరుగగా.. నేటికి వాయిదా వేసింది హైకోర్టు. ఈరోజు మరోసారి పేర్నినాని పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. జనవరి 20 (సోమవారం) వరకు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.



# ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

## కృత్రిమ మేథ విస్తరించడంలో కలిసి పనిచేస్తాం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్- అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. 'సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్- అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్- అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ-దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్- అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని పూర్థి స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు.

# సంక్రాంతి రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు

## రానూపోనూ బుక్ చేసుకుంటే పదిశాతం రాయితీ

### ఏపీఎస్ ఆర్టీసి ప్రకటన

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సంక్రాంతి పండగ దృష్ట్యా అదనపు బస్సులు నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలకు బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటించారు. జనవరి 8 నుంచి మొదలు 13 వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణానికి ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ఎండీ పేర్కొన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామన్నారు. ఒకేసారి రెండు వైపులా టికెట్లు బుక్ (చేసుకుంటే టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# వివాదాస్పద ఆశారామ్ బాపూకు మధ్యంతర బెయిల్


## ఆరోగ్య కారణాలతో మంజూరు చేసిన సుప్రీం



**న్యూఢిల్లీ ,(క్రైమ్ మిర్రర్):** అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామిజీ ఆశారాం బాబాకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌పై విడుదలైన ఆయన తన అనుచరులను కలవకూడదని కోర్టు ఆదేశించింది. అంతేకాక, ఆశారాం ఆస్పత్రికి వెళ్లేటప్పుడు భద్రతా కల్పించాలే తప్ప ఆయన ఎక్కడికి వెళ్లాలో నిర్దేశించవద్దని పోలీసులను కోరింది. గుజరాత్ మోతేరాలోని ఆశారాం ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారాంతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. మిగిలినవారికి సంబంధించి ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోవడంతో వారిని విడుదల చేశారు. అనంతరం ఆశారాంకు జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. కాగా.. జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో ఓ 16 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసులోనూ ఆయన దోషిగా తేలారు. ఈ కేసులోనూ ఆయనకు జీవితఖైదు పడింది.

# భారత్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు

- అప్రమత్తం అయిన ఏపి ప్రభుత్వం
- బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని హెచ్చరిక
- టాస్క్‌ఫోర్స్ నుంచి సలహాలు తీసుకోవాలని సూచన
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి,జనవరి6(ఆర్ఎన్ఎ): భారత్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులను అప్రమత్తం చేసింది. వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో కేసులు నమోదైన విషయాన్ని గుర్తు చేస్తూ.. అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. హెచ్‌ఎంపీవీ వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2001నుంచి ఈ వైరస్ ఉన్నట్లుగా తెలిపారు. ఇప్పటివరకు ఏపీలో ఎలాంటి హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు కాలేదన్నారు. అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ లాంటి శ్వాసకోశ వ్యాధులు, ఇన్‌ఫ్లూయెంజా లాంటి కేసుల్లో అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మైక్రోబయాలజిస్టులు, పీడియాట్రిషియన్లు, పల్మనాలజిస్టులు, ప్రివెంటివ్ మెడిసిన్ నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించాలని సీఎం ఆదేశించారు. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్ ఫోర్స్ నుంచి సలహాలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ఈ వైరస్ సీజనల్ వ్యాధిగా సంక్రమిస్తున్నప్పటికీ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ఐసీఎంఆర్ అధీకృత వైరాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేయాలని సూచించారు. వైరస్ టెస్టింగ్ కిట్లను కూడా సిద్ధం చేసుకోవాల్సిందిగా సూచించారు. తక్షణమే 3 వేల టెస్టింగ్ కిట్లను తెప్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఔషధాల లభ్యతపైనా సీఎం ఆరా తీశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4.5 లక్షల ఎన్95 మాస్కులు, 13.71 లక్షల ట్రిపుల్ లేయర్డ్ మాస్కులు, 3.52 లక్షల పీపీఈ కిట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో వీటి సరఫరాను పెంచాలని సీఎం ఆదేశించారు. శానిటైజర్లను, ఔషధాలను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బోధనాసుపత్రుల్లో 20 పడకల ఐసోలేషన్ వార్డులు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. ఆక్సిజన్ సరఫరా, లిక్విడ్ ఆక్సిజన్ సప్లై పైపులైన్లకు సంబంధించి అన్ని ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహించాల్సిందిగా సీఎం ఆదేశించారు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజలు కనీసం 20 సెకండ్లపాటు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వినియోగించాలని సూచించారు.

# నెరవేరబోతున్న రైల్వేజోన్ కల

## నేడు ప్రధాని మోడీ శంకుస్థాపన



**విశాఖపట్టణం,(క్రైమ్ మిర్రర్):** రైల్వే శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఏళ్లుగా ఊరిస్తున్న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుకు కీలక ముందడుగు పడింది. విశాఖ కేంద్రంగా జోన్ కార్యాలయం నిర్మాణానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన విశాఖ కేంద్రంగా వాల్తేర్ డివిజన్ తో కూడిన జోన్ ఏర్పాటు అనేది డిమాండ్. విభజన చట్టం 13వ షెడ్యూల్లో ఇచ్చిన హామీ మేరకు 2019 ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన చేసింది. ప్రస్తుతం ఉన్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో కలిపి జోన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించింది. వాల్తేర్ డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి విజయవాడ డివిజన్‌లో విలీనం చేయాలని.. మిగిలిన భాగాన్ని తూర్పు కోస్తా రైల్వేజోన్ పరిధిలోని రాయగడ కేంద్రం కొత్త డివిజన్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ ప్రక్రియలో రాయగడ డివిజన్ రూపుదిద్దుకోగా వాల్తేర్ మనుగడ మీద క్లారిటీ లేదు. జోన్, డివిజన్ కొనసాగించడం ద్వారానే ఆశించిన ప్రయోజనాలు సాధ్యం అంటున్నాయి రైల్వే యూనియన్ లు. మొత్తంగా ఎట్టకేలకు రైల్వేజోన్ కల సాకారం అవుతుండగా.. ప్రధాని మోడీ చేతులు మీదుగా శంకుస్థాపన జరుగుతుండటం రాజకీయ వర్గాల ఆసక్తిని రెట్టింపు చేసింది. విశాఖలోని ముడసర్లోవ దగ్గర రైల్వేకు కేటాయించిన భూముల్లో జోనల్ హెడ్ క్వార్టర్ సముదాయం రూపుదిద్దుకోనుంది. ఇక్కడ రైల్వేశాఖకు 52 ఎకరాల స్థలం ఉండగా, సుమారు పదెకరాల్లో కొత్త భవనాలు వస్తాయి. 149 కోట్లతో 9 అంతస్తుల్లో భవనాలు నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది రైల్వేశాఖ. వాస్తవానికి దక్షిణ కోస్తా జోన్ ప్రక్రియ వైసీపీ ప్రభుత్వ హయంలోనే ప్రారంభమైనప్పటికీ భూ కేటాయింపుల్లో జాప్యం జరిగిందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. ముడసర్లోవలో ప్రతిపాదించిన భూములు రిజర్వాయర్ క్యాచ్ మెంట్ ఏరియాకు దగ్గరగా వుండటం, సాగు చేసుకుంటున్న రైతుల నుంచి అభ్యతరాలు రావడం కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత జోన్ భూములపై వున్న అడ్డంకులను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. చినగదిలి మండలం ముడసర్లోవలో 52.22 ఎకరాలు కేటాయించింది. గత ఆగస్టులో ఆ భూమిని రైల్వేకు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చింది. మ్యుటేషన్ ద్వారా రైల్వేశాఖకు భూమి ఇచ్చినట్లు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదైంది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రైల్వేజోన్ మైల్ స్టోన్ అవుతుందని ప్రభుత్వం చెబుతోంది.. రైల్వే జోన్ కోసం భూముల కేటాయింపులో జాప్యం కారణం అవ్వడం పై అధికార, విపక్షాల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. గత ఏడాది జనవరిలోనే తమ ప్రభుత్వం క్లియరెన్స్ ఇచ్చిందని.. అదే భూముల్లో జోనల్ కార్యాలయం నిర్మాణం చేస్తూ విమర్శలు చేయడం కరెక్ట్ కాదంటోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ఈ వ్యవహారం పక్కన పెడితే.. తూర్పు కోస్తా రైల్వే జోన్ లో వాల్తేర్ డివిజన్ ప్రస్థానంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# 95కు చేరిన భూకంప మృతులు

## భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

# సతీసమేతంగా ఆమ్‌ఆద్మీ పార్టీలోకి బీఎస్పీ నేత



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడటంతో వివిధ పార్టీల్లో చేరికలు, రాజీనామాలు జోరందుకున్నాయి. తాజాగా ఢిల్లీకి చెందిన బీఎస్పీ నేత మదన్ మోహన్ తన భార్య సుధేశ్వతితో సహా అధికార ఆమ్ ఆద్మీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సమక్షంలో వారు ఆ పార్టీలో చేరారు. సంజయ్ సింగ్ వారికి స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ దంపతులు సంజయ్ సింగ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చారు. కాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఫిబ్రవరి 5న ఢిల్లీ అంతటా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. మంగళవారం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.

# ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447

## మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814

## పురుష ఓటర్లు 2,02,88,543

### వివరాలు వెల్లడించిన ఏపి ఎన్నికల సంఘం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814, పురుష ఓటర్లు 2,02,88,543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 18-19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి.. ఆ తుది జాబితా ప్రకారం ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447కు పెరిగింది.. అందులో పురుష ఓటర్ల సంఖ్య 2,03,52,816గా ఉండగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,84,231గా ఉంది.. ఇక, థర్డ్ జెండర్ ఓటర్ల సంఖ్య 3400గా ప్రకటించింది ఈసీ.. వెలగపూడి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు..

# ఆ సారూ రూటే సపరేట్....!

### ఆయన వచ్చిదే సమయం.. పోయిందే సమయం...!

### సెలవు పెట్టాకుండా ఇంట్లో ఉన్న హాజరు పడాల్సిందే..!

### వారానికి వచ్చేది 4రోజులు వచ్చిన ఉండేది ఒక్క గంట హాజరు మాత్రం 6 రోజులు..!

### ఉన్నత స్థాయి అధికారులకు తెలిసిన చర్యలు కరువు...!






**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విధులకు ఎగనామం పెట్టడం ఆ ఉద్యోగికి పరిపాటిగా మారింది.పశువైద్య ఉప కేంద్రానికి డుమ్మా కొట్టడం,ఇష్టం వచ్చినప్పుడు వచ్చి సంతకాలు పెట్టుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యలా మారింది.ఉన్నత అధికారులను మేనేజ్ చేస్తూ విధులకు పంగనామాలు పెట్టడం ఆయనకు నిత్యకృత్యమైంది.వివరాలు ఇలా ఉన్నాయి.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పులు మామిడి గ్రామంలో పశు వైద్య ఉపకేంద్రంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శ్యామ్ రావు ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, సెలవు పత్రం లేకుండా విధులకు హాజరు కావడం లేదు. ఆయన ఈనెల 4వ తేదీనా పశు వైద్య ఉప కేంద్రానికి గై హాజరయ్యారు.కానీ 6వ తేదీనా విధులకు హాజరై నాలుగవ తేదీన గైహాజరును కూడా హాజరు అయినట్లు సంతకం పెట్టుకోవడం జరిగింది.కాగా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంగళవారం ఉదయం పశు వైద్య ఉపకేంద్రాన్ని సందర్శించి విషయాన్ని ఆరా తీయగా, ఈనెల 4వ తేదీన సెలవులో ఉన్నానని మళ్లీ అబ్బదం చెప్పడం జరిగింది.ఇదే విషయం పై మండల పశు వైద్యాధికారిణి శ్రీ ప్రియకి ఫోన్ చేసి వివరణ కోరగా ఎల్ఎస్ఏ శ్యామ్ రావు సెలవు ఏమి పెట్టలేదని,తమకు సెలవు పత్రం కూడా ఇవ్వలేదని లేదని తెలిపారు.క్రైమ్ మిర్రర్ ప్రతినిధి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న పశువైద్యాధికారి శ్రీ ప్రియ పులుమామిడి పశు వైద్యం ఉపకేంద్రానికి చేరుకొని హాజరు పట్టికలో 4వ తేదీ సంతకం పెట్టుకున్న ప్రాంతంలో కొట్టివేసి ఎల్ఎస్ ఏ శ్యామ్ రావుకు మెమో జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటన పురవృత్తమైతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్యామ్ రావు మాత్రం హాజరు పట్టికలో సంతకాలు పెట్టడం పట్ల పలుప్రశ్నలు రేకెత్తుతున్నాయి.ఆయన లీవ్ పెట్టినా హాజరు పట్టికలో లీవ్ విషయం రాయాల్సి ఉంటుంది. కానీ హాజరు పట్టికను ఖాళీగా వదిలేయడంతో ఎవరేం చేస్తారనే ధీమాతో, సంతకాలు పెట్టుకుంటున్నట్లు తెలుస్తుంది.అక్రమంగా సంతకాలు పెట్టుకున్న ఆయన పై అధికారులు మేము తోనే సరి పెడతారా లేదా పూర్తిస్థాయి విచారణ జరిపి మరేమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఈ వ్యవహారం అంతా ఉన్నత స్థాయి అధికారులకు తెలిసే జరుగుతున్నదని పలువురు పడి రైతులు చెవులు కొరుక్కుంటున్నారు.

**నాకు నువ్వు.. నీకు నేను...!**

నాకు నువ్వు.. నీకు నేను అనే లోపాయికారి ఒప్పందం కుదరడం,అధికారులు



అండతోనే ఆయన పశువైద్య ఉప కేంద్రానికి డుమ్మా కొడుతున్నాడని పలువు రైతులు గుసగుసలాడుకుంటున్నారుఈ తతంగమంతా చాలా రోజుల నుంచి జరుగుతున్నదేనని, ఆయన ఒక్కరోజు కూడా కార్యాలనికి వచ్చి గంట సమయం కేటాయించింది లేదని గ్రామంలోని పాడి రైతులు ఆరోపిస్తున్నారు. నిత్యం డుమ్మాలు కొట్టడం ఇష్టం వచ్చినపుడు వచ్చి తాపీగా సంతకాలు పెట్టుకొని వెళ్లిపోవడం ఉన్నతాధికారులకు తెలిసే జరుగుతున్నదని విమర్శలు వస్తున్నాయి.ఇలాంటి వారికి వత్తాసు పలుకుతూ,వెన్నుదన్నుగా నిలవడం పట్లా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పశు వైద్యాధికారి ఇప్పటికైనా నవాబ్ పేట్ మండలంలోని పులు మామిడి పశు వైద్య ఉపకేంద్రంలో పని చేస్తున్న ఎల్ఎస్ఏ శ్యామ్ రావుని గాడిలో పెట్టాలని పాడి రైతులు కోరుకుంటున్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలి

### గోదావరిఖని ఏసీపీ మడత రమేష్



**కమాన్పూర్, జనవరి 7, క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని గోదావరిఖని ఏసిపి మడ తరమేష్ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈసమావేశంలో మాట్లాడుతున్న ఏసీపి రమేష్ మాట్లాడుతూ చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మధ్యతరగతి వారే చదువుతారని తల్లిదండ్రులను వేధించకుండా పాఠశాలకు కళాశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. యువత నేడు పెడ దారిన పడుతుందని, గంజాయి, మద్యపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ధూమపానానికి అలవాటు అవుతున్నారని, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు ఇస్తే తండ్రి లైసెన్సునురద్దవు తుందన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు ద్విచక్రవాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసి ప్రమాదాలకు గురవుతున్నా రన్నారు. చాలామంది విద్యార్థులు కళాశాలలకు రాకుండా బయట తిరక్కుండా చెడుగాలవాటులకు దగ్గరవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి వారికి సరైన సమాధానం చెప్పడం జరుగుతుందన్నా రు. కైకలి కూలి చేసి పిల్లలను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తున్నార న్నారు. ఇప్పటికైనా విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలకు, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాద రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనా ల రాజు, జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లేపల్లిశంకర్ గౌడ్, కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏఎస్ఐలు రహీం, ఖలీల్ ఖాన్, విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ మున్సిపాలిటీలో హొటళ్లపై కోరాడ...

### టిఫిన్ సెంటర్లు,హొటళ్ళలో విస్తృత తనిఖీలు

### పరిశుభ్రతను పాటించని వారిపై చర్యలు౹ కమిషనర్ వాణి

### పరిశుభ్రత పాటించని టిఫిన్ సెంటర్లు,హొటళ్ళుపై 5 వేలు జరిమానా





**మహేశ్వరం(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలో మంగళవారం మున్సిపల్ కమీషనర్ వాణి ఆధ్వర్యంలో శ్రీశైలం హైవే పై నిర్వహిస్తున్న హొటల్స్, టిఫిన్ సెంటర్లను ఆకస్మిక తనఖీ నిర్వాహించరు.తనిఖీ లో పరిశుభ్రత పాటించని ,వృత్తి వ్యాపార లైసన్సు , లేబర్ లైసెన్స్,ఫుడ్ లైసెన్స్ లేకుండా,ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి వాడుతూ కనీస పారిశుధ్యం పాటించకుండ నిర్వహిస్తున్న హొటల్ యజమానులకు నోటిసు జారీ చేస్తూ , హొటల్స్ కి రూపాయలు 5,000/- జరిమాన విధించిన కమిషనర్ వాణి,హొటల్ యాజమాన్యం డొమస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తిసుకుంటామని తెలిపారు,కనీస పారిశుధ్యం పాటించని వారు 24 గంట లలో శుభ్రం చేసుకోవాలని సూచించారు ప్రతి హొటల్ యజమానులు తమ హొటల్ ఆవరణలో శుభ్రత%శీ%గా ఉంచుకోవాలని, ఆహార పదార్థాల పరిశుభ్ర పాటించాలని యజమానులకు తెలియజేసారు లేనిచో జరిమాన విధించి లైసన్సు రద్దు చేయబడును అని హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ తెలగామల్ల పర్వతాలు,మల్లేష్ వార్డు అధికారులు మరియు బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు.

## ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా

### ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు

### నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటోంది

### క్వాష్ పిటిషన్ కొట్టివేత తరవాత ఎక్స్‌లో కెటిఆర్ఎస్ పోస్ట్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఏసీబీ కేసుపై కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఎత్తివేయడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ పక్కా అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటామని అన్నారు. అబద్దాలు తనను దెబ్బతీయలేవన్నారు. కుట్రలతో తన నోరు మూయించలేరని.. ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు అని ట్వీట్ చేశారు. న్యాయం కోసం పోరాటం సాగిస్తామని.. త్వరలోనే ప్రపంచానికి వాస్తవాలు తెలుస్తాయని మాజీ మంత్రి అన్నారు. 'నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటుంది. అబద్దాలు నన్ను విచ్ఛిన్నం చేయవు. నీ మాటలు నన్ను తగ్గించవు. మీ చర్యలు నా దృష్టిని మరుగుపరచవు. కోపోద్రిక్తత నన్ను నిశ్శబ్దం చేయదు! నేటి అడ్డంకులు రేపటి విజయానికి దారి తీస్తాయి.. సత్యం కాలంతో పాటు ప్రకాశిస్తుంది! నాకు మన న్యాయవ్యవస్థపై గౌరవం ఉంది. న్యాయం గెలుస్తుందని నా అచంచలమైన నమ్మకం. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది, త్వరలో ప్రపంచం కూడా దానికి సాక్ష్యమివ్వనుంది' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్టు చేశారు. కేటీఆర్ చేసిన ఈ ట్వీట్ ఆసక్తికరంగా మారింది. జైలుకు వెళ్ళటానికి కేటీఆర్ మానసికంగా సిద్ధమయ్యారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు : పువ్వాడ అజయ్‌కుమార్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్‌ను అందులో ఇరికించేందుకు ప్రయత్నిస్తుందని పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజంగా కేటీఆర్ తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షను భరించేందుకైనా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి న్యాయపరంగా పోరాడుదామని కేటీఆర్ చెప్పారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమించాలని కేటీఆర్ సూచించారు. కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. కాగా,ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిందన్నారు. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారని తెలిపారు.

## గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాదాపూర్‌లోని గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నది. మంగళవారం ఉదయం నుంచి ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గ్రీన్‌కో అనుబంధ సంస్థ ఏస్ నెక్ట్స్ జెన్ కంపెనీ కార్యాలయాల్లోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రూ. 41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం, గన్నవరంలోని ఏస్ నెక్ట్స్ జెన్ కార్యాలయాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.